కుప్పం డిగ్రీ కళాశాలలో ముగిసిన ఆడిట్

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అకడమిక్ ఆడిట్‌ను విజయవంతంగా నిర్వహించామని కళాశాల ప్రిన్సిపల్ వి నారాయణమూర్తి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ కళాశాల విద్యా కమిషనర్ ఉత్తర్వుల మేరకు కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు సంవత్సరాలకు సంబంధించి అకడమిక్ ఆడిట్ నిర్వహించామని, ఇందుకు పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టరు షేక్ బే నజీర్, కిరణ్ బాబు అకడమిక్ ఆడిటర్లుగా వ్యవహరించారని తెలిపారు. వీరు కళాశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. ఆడిట్ బృందం కళాశాల అభివృద్ధికి

రికార్డులు పరిశీలిస్తున్న ఆడిట్ బృందం

అవసరమైన సలహాలు, సూచనలు అందించా రన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రదీప్ కుమార్, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టరు సి రాజ్యలక్ష్మి, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టరు చంద్ర బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు అమలు చేయండి

కలెక్టరేట్ ఎదుట వైద్య మిత్రల నిరసన

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: గత 17 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఎన్టీఆర్ వైద్య మిత్రులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేసి అనంతరం కలెక్టర్ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ వైద్య మిత్ర కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లత, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు లు మాట్లాడుతూ 17 సంవత్సరాల నుండి చేస్తున్న వారిపై నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. కనీస వేతనాలు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎవరైనా చనిపోతే వారి కుటుంబంలో వారి ఉద్యోగం ఇచ్చి 15 లక్షల ఎక్స్‌గ్రేషన్ చెల్లించాలని కోరారు. అర్హతలు ఉన్నవారికి అర్హతను బట్టి కేడరుకు ప్రమోషన్ ఇవ్వాలని తెలిపారు. పోరాటం చేసే సందర్భంగా సీఈఓ చర్చలు పిలిచి సమస్యలపై స్పందించక పోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎన్టీఆర్ వైద్య మిత్ర కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు న్యాయం చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వైద్య మిత్ర కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు అమలు చేయాలని నిరసన వ్యక్తం చేస్తున్న వైద్యమిత్రలు

సమస్యలు పరిష్కరించండి..

కలెక్టరేట్‌కు వినతుల వెల్లువ

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: 'భూ..సర్వే సమగ్ర భూ సర్వే' పేర్లు ఏవైనా సమస్యలు సమస్యలుగానే మిగిలిపోతున్నాయి. కలెక్టరేట్, మండలం ఎక్కడ ప్రజా సమస్యల పరిష్కరవేదిక పేరిట అధికారులు నిర్వహిస్తున్న కార్యక్రమాలకు అర్జీలు చేత బట్టుకొని 'భూముల సమస్యలు పరిష్కరించండి.. మహాప్రభో ..'అంటూ జనం క్యూ కడుతున్నారు. ప్రభుత్వం నిర్వహించి వివిధ రకాల భూ సర్వేలో చిత్తూరు జిల్లాలో 16 వేలకు పైగా ప్రజల నుండీ తమ భూముల సమస్యలు పరిష్కరించాలంటూ దరఖాస్తులు అందాయి. వీటిల్లో కోర్టులో ఉన్నవి కొన్ని కాగా, రెవెన్యూ అధికారులు కాస్త సమయం చేసుకుంటే పరిష్కరించేవి ఉన్నాయి. కింద స్థాయి రెవెన్యూ అధికార్ల అలసత్వం కారణంగా సుదూర ప్రాంతాల నుండీ తమ కష్టాన్ని చెప్పుకోవడానికి కలెక్టరేట్‌కు వ్యవప్రయాసలకోర్చి రావాల్సి వస్తోంది. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కరవేదిక (పిజిఆర్ఎస్)కు 70 శాతం పైగా భూములకు సంబంధించిన సమస్యలే అందాయి. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదికు 279 అర్జీలు రాగా ఇందులో 229 రెవన్యూ సమస్యలే ఉన్నాయి. జిల్లాలో ఏ స్థాయిలో రెవన్యూ సమస్యలేలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు పని చేయాలని, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేస్తున్నారు. ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార

అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ విద్యాధరి

ప్రగతిని ప్రతివారం సమీక్షిస్తున్నామని అర్జీలు రీ-ఓపెన్ అయితే వాటికి కారణాలను వివరించాల్సి ఉంటుం దం టున్నా ఆమేరకు క్షేత్రస్థాయిలో అధికారుల స్పందన అంతత మాత్రంగానే వుంది. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మొత్తం అర్జీలు 279 కాగా రెవెన్యూ శాఖకు సంబంధించి 229, పోలీసు శాఖ 13, జిల్లా పంచాయతీ 1, విద్యాశాఖ 3, జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ 21, డి ఎం అండ్ హెచ్ ఓ 1, మున్సిపల్ కమిషనర్ చిత్తూరు 2, మున్సిపల్ కమిషనర్ పలమనేరు 1, మున్సిపల్ కమిషనర్ నగరి 1, డి ఎస్ ఓ 4, ఐ సి డి ఎస్ 1, విద్యుత్ శాఖ 2 ఉన్నాయి.

మండుటెండలో వచ్చిన బాధితులు

చిత్తూరు జిల్లాలో ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు చెందిన డిఎస్సి అభ్యర్థులు మెరుగైన డిఎస్సి శిక్షణ కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వం తరపున జిల్లా కేంద్రం లో మంచి శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి శిక్షణ అందించాలని ఎస్సీ, ఎస్టీ డిఎస్సీ అభ్యర్థులు ఇన్‌చార్జి కలెక్టర్‌ను ఆశ్రయించారు. యాదమరి మండలం, మోర్దాన పల్లి పంచాయతీ, బలిజపల్లి గ్రామానికి చెందిన ఎం. రాజగోపాల్ నాయుడు తనకు నడుం, మోకాలి ఆపరేషన్ నిర్వహించారని, తన ఆరోగ్యం పూర్తిగా దెబ్బతిన్నదని, మంచానికి పరిమితమయ్యానని, ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న రూ.ఆరువేలు పెన్షన్ ను పెంచి ఇవ్వాలని కోరారు. ఐరాల మండలం పుల్లూరు గ్రామానికి చెందిన రైతులు పుల్లూరు గ్రామం లో ఊరు గుట్ట పైన తోక బండ మీద శ్రీ వేంకటేశ్వర స్వామి పాదాలు గా కొలిచే భూమి గ్రామ లెక్క దాఖలా సర్వే నెం:100 లో 4.25 సెంట్ వుందని, దీనిని ఆనుకుని సర్వే నెం:424 లో గొల్ల యాదవ కుంటలో పశువుల మేతకు, నీరు తాగేందుకు ఏర్పాట్లు చేసుకున్నామని ఈ భూ పరిసరాల్లో డికెటి, పట్టా భూమిని కొనుగోలు చేసిన యజమాని పశువుల మేత కు, నీరు తాగడానికి గొల్ల యాదవ కుంటకు వెళ్లే దారిని ఆక్రమించుకున్నారు. న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. వెదురుకుప్పం మండలం మారేపల్లి హరిజనవాడకు చెందిన కె.సింగారయ్య తన పంట భూమిలో వరి పైరు నాటానని, తన పొలం పై వైపున ఉన్న భూ యజమాని అగ్ర కులస్తుడని, తన భూమికి నీరు వచ్చే కాలువను దౌర్జన్యంగా పూడ్చి వేశాడని, దీంతో పంట ఎండిపోతోందని తనకు న్యాయం చేయాలని కోరాడు. సమస్యను పరిష్కరిం చాలని వెదురుకుప్పం మండల తహశీల్దారును ఆదేశించారు. కార్వేటి నగరం, రామకుప్పం, వెదురుకుప్పం మండలాలకు చెందిన గిరిజనులు, సమస్యలు శ్మశానానికి సి సి రోడ్డు సౌకర్యం, శ్మశాన భూమిలో అక్రమంగా బోరు వేస్తున్నారని, ఇండ్లు, కమ్యూనిటీ భవనం కు ప్రభుత్వ భూమిని మంజూరు చేయాలని కోరారు.



భూమి కాజేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితులు

ప్రశ్నిస్తే ఇళ్లను కూల్చేస్తారా?

కూటమి నేతల తీరుకు కాంగ్రెస్ నేతల ఖండన

ప్రజాశక్తి-శాంతిపురం: మండల పరిధిలోని తమ కాలనీకి కనీస సౌకర్యాలు లేవని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే స్థానికుల ఇళ్లను కూల్చివేస్తారా?' అని కూటమి నేతల తీరును కాంగ్రెస్ నాయకులు నిలదీశారు. సోమవారం కుప్పం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఆవుల గోపి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాలను పరామర్శించి బాధితులకు కాంగ్రెస్ అండగా ఉండి పోరాడుతుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతిపురం మండల పరిధిలోని సంతూరు గ్రామ సమీపంలో సుమారు 20 పేద, దళిత కుటుంబాలు 26 సంవత్సరాలుగా ఇళ్లు నిర్మించుకుని కాపురం ఉంటున్నారు. వారు ఇటీవల తమ కాలనీకి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ అధికారులను, కూటమి నాయకులను నిలదీశారనే అక్కసుతో, కుటుంబాలు తమ పార్టీకి ఓట్లు వేయలేదని చెరువు స్థలాన్ని అక్రమించారంటూ పోలీసుల, అధికారుల సహకారంతో జేసిబి యంత్రాలతో వెళ్లి వారి నివాస గృహాలను కూల్చేశారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో ఇలాంటి సంఘటన జరగడం హేయమైన చర్య అని తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. కుప్పం నియోజకవర్గ ప్రజలను తన కన్న బిడ్డలుగా చూసుకుంటానని స్థానిక ఎమ్మెల్యే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదేపదే చెప్పడమే కానీ కూటమినేతలు మాత్రం పేదల ఇళ్లను కూల్చివేస్తూ కనీసం వారికి నిలువ నీడ లేకుండా చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పేదలు కాయ కష్టం చేసి కట్టుకున్న ఇళ్లను, తిండి గింజలను కూడా మట్టిపాలు చేశారని బాధితులు వాపోయారన్నారు. ప్రభుత్వం స్పందించి పేదలకు వెంటనే స్థలాలు చూపించి నూతన గృహాలను కట్టించి ఇవ్వాలని కాంగ్రెస్ తరపున డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని పిసిసి అధ్యక్షురాలు దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామమన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం, శాంతిపురం, రామకుప్పం, గుడిపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు మునస్వామి, అంజప్ప, సుబ్రహ్మాణ్యం, కృష్ణప్ప, నిజాం, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇర్ఫాన్, జిల్లా కార్యవర్గ సభ్యుడు తిమ్మప్ప నాయకులు పళని, చెన్నకేశవులు పాల్గొన్నారు.

బాధితుల ఇళ్లను పరిశీలిస్తున్న కుప్పం కాంగ్రెస్ నాయకులు

కాపీయింగ్‌కు పాల్పడతే కఠిన చర్యలు : ఇన్‌చార్జి కలెక్టర్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయని వేసవిని దృష్టిలో వుంచుకుని పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన తాగునీటి ఏర్పాటు, అత్యవసర వసతులను ఏర్పాటు చేశామని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ జి విద్యాధరి పేర్కొన్నారు. సోమవారం ఉదయం పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైన సందర్భంగా చిత్తూరు పట్టణం గిరింపేట లోని మున్సిపల్ హైస్కూలులో పరీక్షల నిర్వహణ తీరును ఇన్‌చార్జి కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 1వ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో ప్రశాంత వాతావరణంలో పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం కల్పించిందన్నారు. జిల్లాలో దాదాపు 21 వేల మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు అవుతున్నారరని తాగునీటి వసతి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఏర్పాట్లు చేశామని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామన్నారు. పరీక్షా కేంద్రాలలో గానీ, పరిసర ప్రాంతాలలో నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, కాపీయింగ్ కు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు ఒత్తిళ్లకు లోను కాకుండా పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు సాధించవచ్చునని సూచించారు.

పరీక్షల నిర్వహణను పరిశీలిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ విద్యాధరి

మొదటి రోజు పరీక్షలకు 856 మంది గైర్హాజర్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు జిల్లా వ్యాప్తంగా 856 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ విద్యాధరి రెండు పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. ఫ్లయింగ్ స్వాడ్ 13 మంది 59 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. సిట్టింగ్‌స్వాడ్ 41 మంది 41 పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా 118 పరీక్షా కేంద్రాల్లో సోమవారం ప్రశాంతంగా మొదటి రోజు పరీక్ష ముగిసింది.

రోడ్డు వేశారు.. కాలువలు మరిచారు: సిపిఎం

ప్రజాశక్తి -పలమనేరు: పలమనేరు పట్టణంలో ప్రజా చైతన్య యాత్రలో భాగంగా టీఎస్ అగ్రహారం పక్కన ఇమాసస్ కాలనీలో సిపిఎం నాయకుల బృందం సోమవారం పర్యటించింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు గిరిధర్ గుప్తా మాట్లాడుతూ ఇమాసస్ కాలనీలో సమస్యలు అధికంగా వున్నాయని, రోడ్డు వేశారు.. సైడు కాలువలు మరిచారని పేర్కొన్నారు. ప్రతి ఇంటి మురుగు నీరు ఇళ్ల ముందే నిలుస్తోందని, దీని వల్ల దోమలు అధికమై విష జ్వరాలు వచ్చే ప్రమాదం వుందని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించి రోడ్డు ఇరు వైపులా సైడు కాలువలు ఏర్పాటు చేసి పారిశుధ్యాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఈశ్వర రాజా, జయంతి, కార్యకర్తలు, లక్ష్మయ్య, శీరామయ్య, ధనమ్మ, రత్తమ్మ పాల్గొన్నారు.

ఇమాసస్ కాలనీలో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న సిపిఎం నాయకులు

ఏడుగురు తహశీల్దారులు బదిలీ

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: చిత్తూరు జిల్లాలో ఏడుగురు తహశీల్దారులు బదిలీ అయ్యారు. కలెక్టర్ ఉత్తర్వుల మేరకు వెదురుకుప్పం తహశీల్దారుగా బాబు, గంగవరం తహశీల్దారుగా మాధవ రాజు, రామకుప్పంకు కాలేశా , పూతలపట్టుకు రమేష్, బైరెడ్డిపల్లి తహశీల్దారుగా శ్యాం ప్రసాద్ రెడ్డి, శాంతిపురం తహశీల్దారుగా ప్రశాంత్ కుమార్‌ను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. గుర్రప్పను చిత్తూరు కలెక్టరేట్ కు బదిలీ చేశారు.

నేడు ఉపాధి హామీ తనిఖీ బహిరంగ సభ

ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన సోమల ఎంపీడీవో కార్యాలయం సమీపంలోని సమావేశ మందిరం బహిరంగ ప్రదేశంలో మంగళవారం ఉదయం 10 గంటలకు మండలంలో 1-4-2023 సంవత్సరం నుండి31 -3-2024 సంవత్సరం వరకు క్షేత్ర స్థాయిలో జాతీయ ఉపాధి హామీ, సమన్వయం ద్వారా పంచాయతీరాజ్ ఆర్ డబ్ల్యు ఎస్ ఇరిగేషన్ ఎస్ ఎస్ ఏ, హౌసింగ్ శాఖల ద్వారా జరిగిన అభివృద్ధి పనులపై క్షేత్రస్థాయిలో గ్రామ సభలను నిర్వహించి నివేదికలను బహిరంగ సభలో బహిర్గతం చేస్తామని ఏపీవో దినకర్ బాబు తెలిపారు. ఈ బహిరంగ సభకు జిల్లా అధికారులు హాజరవుతారని, రైతులు నిర్దేశించిన శాఖల వారు తప్పక హాజరు కావాలని కోరారు.

స్మార్ట్ లాకులు వినియోగించుకోండి : ఎస్ఐ

ప్రజాశక్తి- రొంపిచర్ల: రొంపిచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రార్థన మందిరాలు, దేవాలయాలు, మసీదులు, ఊరు శివారులో ఉన్న గృహాల యజమానులు, ముఖ్యమైన ప్రదేశాలలో స్మార్ట్ లాకులు ఉపయోగించుకోవాలని ఎస్ఐ బి. సుబ్బారెడ్డి సూచించారు. సోమవారం పోలీస్ స్టేషన్ లో ఈ స్మార్ట్ లాకుల గురించి అవగాహన కల్పించి అవసరమైన వారికి పంపిణీ చేశారు. ఈ స్మార్ట్ లాకులు బిగించుకున్న వారు ఎవరైనా దొంగతనం చేయాలని ప్రయత్నిస్తే సైరన్ మోగుతుందని, ఈ శబ్దం వల్ల దొంగలు దొంగతనం చేయలేరని వివరించారు. ఈ లాకులు అవసరమైన వారు పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి 500 రూపాయలు ఇచ్చి కొనుగోలు చేయవచ్చునని, ఇప్పుడు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

వెదురు పెంపకాన్ని ప్రోత్సహించాలి

డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీదేవి

ప్రజాశక్తి -యాదమరి: వెదురు పెంపకాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ పంట ద్వారా అనేక లాభాలు సమకూరే అవకాశాలు ఉన్నాయని చిత్తూరు డిఆర్డిఏ పీడీ శ్రీదేవి తెలిపారు. సోమవారం చిత్తూరులోని టిటిడిసిలో వెదురు పెంపకం పై చిత్తూరు, ప్రకాశం, తిరుపతి, అన్నమయ్య , నంద్యాల జిల్లాలకు సంబంధించి ఎంపిక చేసిన ఏపీఎంలు , సిసిల తో రెండు రోజులు పాటు జరిగే వర్క్ షాప్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ నేడు సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరంగా వెదురుకు మంచి డిమాండ్ ఉందన్నారు. అతి తక్కువ ఖర్చుతో లాంటి భూముల్లోనైనా ఈ పంటను సాగు చేయవచ్చని చెప్పారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం వెదురు పెంపకం ద్వారా వస్తుందని, సంఘాల్లోని మహిళా రైతులకు దీనిపై అవగాహన కల్పించి వెదురు పెంపకంపై మక్కువ చూపే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంద న్నారు. ప్రస్తుతం ఈ వెదురు కను మరుగవుతున్న నేపథ్యంలో భవిష్యత్తులో దీనికి డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందని, పోడు భూముల సైతం ఈ పంట సాగుతుందని తద్వారా ప్రతి సంవత్సరము లక్ష రూపాయలు తగ్గకుండా ఆదాయం వచ్చే అవకాశం ఉన్నాయన్నారు. వర్షాభావ పరిస్థితులను సైతం తట్టుకొని వెదురు పెరుగు తుంద న్నారు. ఈ సాగుపై క్షేత్రస్థాయిలో స్వయం సహాయ సంఘాలకు అవ గాహన కల్పించాల్సిన అవసరం ఉంద న్నారు. ఇందుకు ఇండస్ట్రీ ఫౌండేషన్ వారు పూర్తి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెర్ఫ్ జేఈ వెంకటరావు, ఇండస్ట్రీ ఫౌండేషన్ శాస్త్రవేత్తలు అశోక్, కుసుమ, అమృత, శ్రీకాంత్, తో పాటు చిత్తూర్ డి ఆర్ డి డిపిఎంలు పలువురు ఏపీఎంలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌డిఏ పీడీ శ్రీదేవి

పీజీఆర్ఎస్‌కు ఎనిమిది ఫిర్యాదులు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : చిత్తూరు నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీ ఆర్ఎస్)కు ఎనిమిది సమస్యలు వచ్చినట్లు నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్ తెలిపారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. అర్జీలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ - 3, ప్రజారోగ్య విభాగం -2, రెవెన్యూ, పింఛను, ప్రధాన కార్యాలయం ఒక్కొక్కటి చొప్పున మొత్తం ఎనిమిది ఫిర్యాదుల అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్వో డాక్టరు లోకేష్, ఏసీపీ నాగేంద్ర, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ నరసింహ ప్రసాద్

టిడిపి కార్యకర్త హత్య కేసులో ఇద్దరు అరెస్ట్

- పరారీలో ముగ్గురు నిందితులు
- ఎస్‌పీ మణికంఠ చందోలు

ప్రజాశక్తి -పుంగనూరు: మండలంలోని చంద్రమాకులపల్లి పంచాయతీ కృష్ణాపురంలో రాజకీయ బిభేదాల కారణంతో రెండు రోజుల క్రితం జరిగిన టిడిపి కార్యకర్త జి రామకృష్ణ హత్య కేసులో ప్రధాన నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు తెలిపారు. స్థానిక అర్బన్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 15వ తేదీ జరిగిన టిడిపి కర్యకర్త హత్య కేసులో ప్రధాన నిందితుడు కే వెంకటరమణ, రాజకీయంగా ప్రభావం చేసిన, దాడికి మూల కర్తగా వ్యవహరించిన ఎం రెడ్డప్పరెడ్డిని అరెస్టు చేసినట్లు చెప్పారు. మరో ముగ్గురు ఎస్ మహేష్, ఏ త్రిలోక్ నాయుడు, ఎం రజిని కుట్రలో పాలుపంచుకున్నట్లు వీరు ముగ్గురు పరారీలో ఉన్నారని చెప్పారు. రామకృష్ణ రైతుగా, టిడిపి కార్యకర్తగా మంచి గుర్తింపు పొందాలని వైసీపీ వాళ్లు చేస్తున్న అక్రమ కార్యకలాపాలకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తిగా పేరు ఉందన్నారు. ఫిబ్రవరి 10న మృతుడు రామకృష్ణ తో వైసీపీకి చెందిన కొందరి మధ్య గొడవలు జరిగాయని దీనిపై ఇరు గ్రూపులపై కేసులు నమోదు అయ్యాయి. ఈ ఘర్షణతో వారిపై కక్ష పెంచుకున్నారు. ఈ సంఘటనపై సీఐ ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతోనే ఉద్రిక్తతలుపెరిగి చివరకు ఈ నల 15వ తేదీ హత్యకు దారి తీసిందన్నారు. నిందితులందరూ భూ ఆక్రమణలు, బెదిరింపులకు గతంలో పాల్పడినట్లు ఆధారం ఉన్నట్లు చెప్పారు. హత్యకు ఉపయోగించిన వేట కొడవలిని స్వాధీనం చేసుకున్నామని ఫోరెన్సిక్ పరీక్షలకు పంపుతామని తలిపారు. ప్రభుత్వ భూములు ఆక్రమించుకోవడం, ప్రత్యర్థులను భయభ్రాంతులకు గురి చేసేందుకు దాడులు, బెదిరింపులు చేయడం అందులో భాగంగానే ఈ హత్య జరిగిందన్నారు. క్రమశిక్షణ, విధులు నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. పరారీలో వున్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలచే గాలింపు చర్యలు చేపట్టి వెంటనే అరెస్టు చేస్తామన్నారు. నిందితులకు సంబంధించిన అక్రమ ఆస్తులు గుర్తించి స్వాధీనం చేసుకుందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చిత్తూరు జిల్లాలో న్యాయాన్ని నిలబెట్టేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారన్నారు. ఈ సమావేశంలో సమావేశంలో పలమనేరు డిఎస్పి ప్రభాకర్, రూరల్ సీఐ రాంభూపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పీ మణికంఠ చందోలు

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

'ప్రజాశక్తి' వార్తకు స్పందన

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్న విద్యుత్ సిబ్బంది

ప్రజాశక్తి -వెదురుకుప్పం: 'తీరుమారని అధికారులు!' అనే శీర్షికన 'ప్రజాశక్తి' దినపత్రికలో సోమవారం కథనం వెలువడింది. దీనిపై స్పందించిన కార్వేటి నగరం ఏడీ చంద్రబాబు కింది స్థాయి సిబ్బంది దిక్కరించి ట్రాన్స్‌ఫార్మర్‌ ను తొలగించి, ఆ స్థానంలో బాగున్న మరో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించారని ఆదేశించారు. వెంటనే సోమవారం విద్యుత్ సిబ్బంది ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించారు. తన సమస్యను అధికారులు తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిందుకు రైతు నాగరాజు రెడ్డి 'ప్రజాశక్తి'కి ధన్యవాదాలు తెలిపారు.

పది పరీక్షలకు పలువురు గైర్హాజరు

ప్రజాశక్తి - బైరెడ్డిపల్లి: మండలంలోని పదో తరగతి పరీక్షలకు 602 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరు కావా ల్సి వుండగా అందులో ఏడుగురు విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారని స్థానిక ఎంఈవో తెలిపారు. ఏపీ మోడల్ స్కూల్ కమ్మనపల్లె పరీక్ష తనిఖీ అధికారి అరుణకుమార్ పదవ తరగతి తరగతి పరీక్షల తీరు, విద్యార్థులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

పది పరీక్షలను పర్యవేక్షిస్తున్న పోలీసులు

గంగాధర నెల్లూరు: మండలంలో సోమవారం నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా సాగాయని విద్యాశాఖ అధికారులు తెలిపారు. మండల పరిధిలో 686 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 682 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. నలుగురు గైర్హాజరయ్యారని ఎంఈవో తెలిపారు. గంగాధర నెల్లూరు సిఐ శ్రీనివాసంతి తూగుండం జిల్లా పరిషత్ హైస్కూలును సందర్శించి పరీక్షలు తీరును పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎస్ఆర్ పురం: మండల కేంద్రమైన ఎస్ఆర్ పురం, 49 కొత్తపల్లి మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెంటర్లలో పది పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఈ సెంటర్ల పరిధిలో మొత్తం 798 మంది విద్యార్థులు హాజరు కావాల్సి వుండగా ఆరుగురు గైర్హాజరైనట్లు మండల విద్యాశాఖాధికారులు తెలిపారు.

కార్వేటినగరం: పదో తరగతి పరీక్షలకు ఐదుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈవో ఎం. విజయకుమార్ తెలిపారు. మండలంలో కత్తెరపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల, కార్వేటినగరంలో ఆర్సీ ఎస్సార్ ప్రభుత్వ ఉన్న పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్వేటినగరం పరీక్షా కేంద్రంలో 186 మందికి ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారని, కత్తెరపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 244 మందికి 242 మంది మాత్రమే పరీక్షలకు గైర్హాజరయ్యారని తెలిపారు.

పలమనేరు: పలమనేరు మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు 7 కేంద్రాలలో ప్రారంభమయ్యాయి. వీటి పరిధిలో మొత్తం 1377 మంది విద్యార్థులకు గాను 1368 మంది విద్యార్థిని విద్యార్థులు సోమవారం పరీక్షకు హాజరయ్యారు. 9 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అధికారి అరుణ్ కుమార్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారని మండల విద్యా శాఖాధికారులు లీలారాణి, బాల సుందరం తెలిపారు.

సోమల: సోమల మండలంలో మొదటి రోజు పది పరీక్షలకు 8 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని మండల విద్యాశాఖ అధికారులు కేశవరెడ్డి, శివరత్నం తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు ప్రారంభమయ్యాయని అన్నారు.

విజయపురం : నగరి మున్సిపల్ పరిధిలోని బీసీఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోను, నగరి బాలికల జడ్పీహెచ్ఎస్‌లోను, సత్రవాడ, ఏకాంబరకుప్పం, పుదుపేట జడ్పీహెచ్ఎస్‌లలోను, మండలంలోని తడుకుపేట జడ్పీహెచ్ఎస్‌లోను పదవ తరగతి పరీక్షలు నిర్వహించారు. 1130 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ప్రతి సెంటర్ వద్ద పోలీసులు, వైద్యసిబ్బంది, ప్రత్యేక స్క్వాడ్ ఉపాధ్యాయులు హాజరయ్యారు.

బంగారుపాళ్యం: 10 పబ్లిక్ పరీక్షలు పదిమంది విద్యార్థిని విద్యార్థులు గైర్హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో 800 మంది హాజరుకావాల్సి వుండగా 798 మంది హాజరయ్యారు. పది మంది గైర్హాజరయ్యారని తెలిపారు. ఒక్క కట్ల మంచి పరీక్ష కేంద్రాన్ని తహశీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ తనిఖీ చేశారు.

పశువుల పండుగ సంబరాలు

పశువులను నిలువరిస్తున్న యువకులు

ప్రజాశక్తి -వెదురుకుప్పం: మండలంలోని కొమరగుంటలో పశువుల పండుగ (గ్రామస్తులు ఆత్మంత వైభవంగా నిర్వహించారు. ఆ గ్రామ నిర్ చుట్టు పక్కల గ్రామాల నుంచి వచ్చే కనుకండ, పక్క మండలాల నుంచి అధిక సంఖ్యలో జనం చేరుకున్నారు. ఆ గ్రామంలోని నడివీధి ఒందటు వేదిక ఆయింది. ఎద్దుల యజమానులు వాటి కొమ్ములకు కట్టిన పట్టీలు (బహుమతులు) చేజిక్కించుకునేందుకు యువకులు పోటీ పడ్డారు. ఈ ఎద్దులను నిలువరించే ప్రయత్నంలో కొంతమంది యువకులకు గాయా లయ్యాయి. ఆ గ్రామంలో ఈ సంబరాలతో పండగ వాతావరణం నెలకొంది.

50 శాతం రాయితీపై మామిడి పండ్ల కవర్లు

ప్రజాశక్తి -పలమనేరు : యాభై శాతం రాయితీతో మామిడి కవర్లు పలమనేరు లోని మొదల రైతు సేవా కేంద్రంలో పంపిణీకి సిద్ధంగా అందుబాటులో ఉన్నాయని, ఒక రైతుకు రెండున్నర ఎకరాలకు 10 వేల కవర్లు ఇవ్వనున్నట్లు ఉద్యాన శాఖాధికారులు సోమవారం తెలి పారు. ఒక కవరు రెండు రూపా యలు కాగా, ఒక రూపాయి మాత్రమే చెల్లిస్తే చాలని, మామిడి కాయలు, నిమ్మకాయ సైజ్ లో ఉన్నపుడు కాయలకు కవర్లు కట్టడం వల్ల కాయ మంచి రంగు, నాణ్యత కలిగి మార్కెట్ లో అధిక ధర పలుకు తుందని ఉద్యాన శాఖ అధికారులు తెలిపారు. కవర్లు కావలసిన రైతులు వారివారి పరిధిలోని రైతు సేవా కేంద్ర సిబ్బంది దగ్గర కానీ, ఉద్యాన అధికారి (7995086957) కానీ సంప్రదించాలని సూచించారు.

రక్తదానానికి యువత స్పందన

ప్రజాశక్తి- కుప్పం రూరల్ : నేటితరం యువత రక్తదానం చేయడానికి ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అని కుప్పం నియోజకవర్గ టీడీపీ విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్ తెలిపారు. కుప్పం చెందిన మహిళ గత కొద్ది రోజులుగా అనా రోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందు తోందని చికిత్స నిమిత్తం రక్తం అవసరమని వైద్యులు సూచిం చడంతో, బాధిత కుటుంబ సభ్యులు తమను ఆశ్రయించిందని ఈ విషయమై స్పందించిన కుప్పం నియోజకవర్గ టీడీపీ విస్తరణ విభాగ కమిటీ సభ్యులు ద్రావిడ విశ్వవిద్యాలయ విద్యార్థులకు సమాచారాన్ని అందించి, యువత రక్తదానానికి ముందుకు రావాలని తెలిపారు. విశ్వవిద్యాలయ విద్యార్థులైన హరీష్, యువరాజ్ లు ముందుకు వచ్చి రక్తదానం చేశారని తెలిపారు. సమయానికి స్పందించి యువత రక్తదానం చేయడం పట్ల రోగి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయం సాగు.. ఆరోగ్యం బాగు..

ప్రజాశక్తి - బైరెడ్డిపల్లి: ప్రకృతి వ్యవసాయం సాగుతో పండించిన కూరగాయల వాడకంతో మంచి ఆరోగ్యం పొందవచ్చని అధికారులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయంలో సాగు చేసిన కూరగాయలను స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద విక్రయించడంతో విశేషాదరణ లభించింది. ఈ సందర్భంగా మండల ప్రకృతి వ్యవసాయ సహాయకులు మాట్లాడుతూ తాతల కాలం నాటి ఆహారం తినాలంటే ప్రకృతి వ్యవసాయమే సురక్షితం అని, ఆరోగ్యకరం అని దీనికి అనుగుణంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రకృతి వ్యవసాయం, పంటల సాగు పై రైతులకు అవకాశాలు కల్పించారన్నారు. పంటలను అధిక ధరలు వచ్చేలా మార్కెట్ ద్వారా విక్రయిస్తున్నామని రైతులకు తెలిపారు. ఈ ప్రకృతి వ్యవసాయంలో ఆహార పదార్థాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ యూరియా, కాంప్లెక్స్ వంటివి, ఇతర కొనుగోలు చేసే ఎరువులు ఏవీ వాడకుండా రైతే సొంతంగా తయారు చేసిన ఎరువులతో పద్ధతి వ్యవసాయం నిర్వహించే విధానాన్ని క్షుణ్ణంగా తెలుపుతున్నామన్నారు. దీనివల్ల రైతులకు అధిక పంట దిగుబడి వస్తుండడంతో మండలంలోని వెంగంవారిపల్లి పంచాయతీ పరిధిలోని కడపట్లపల్లిలో వరలక్ష్మి, శాంతమ్మ ప్రకృతి వ్యవసాయ సాధించామని వారు తెలిపారు. ఈ పంటను రైతులకు తక్కువ ధరకే అందించి వారి ఆరోగ్య పరిరక్షణకు ప్రయత్నిస్తున్నామని వారు స్థానిక తహశీల్దారు కార్యాలయ ఆవరణలో కూరగాయలు విక్రయిస్తున్న సందర్భంగా తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంలో సాగు చేసిన కూరగాయలు

కూరగాయల విక్రయానికి ఆదరణ

కూరగాయలు విక్రయిస్తున్న మహిళలు

మాజీ సర్పంచ్‌కు నివాళులర్పిస్తున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి

మాజీ సర్పంచ్ మునెమ్మకు నివాళి

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు మండలం వెల్కూరు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మునెమ్మ నెల రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. జర్మనీ పర్యటన ముగించుకొని వచ్చిన మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి సోమవారం మండలంలోని వైసీపీ నాయకులతో కలిసి ఇందిరానగర్‌కు చెందిన వైసీపీ నాయకుడు కుట్టి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వేల్కూరు బాబు రెడ్డి, ముని రాజారెడ్డి, వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ హరిబాబు, సురేంద్ర రెడ్డి, ఏకాంబరం, గోవింద్ రెడ్డి, వెంకటేశులు రెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డి, ఢిల్లీ, జగదీష్ , గోపి , మదన్, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పిహెచ్‌సి తనిఖీ

రికార్డులు తనిఖీ చేస్తున్న టిబి ఆఫీసర్ డాక్టరు వెంకటప్రసాద్

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : ఎస్ఆర్ పురం మండలంలోని హరిమాకులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా టిబి ఆఫీసర్ డాక్టర్ వెంకట ప్రసాద్ సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలు రికార్డులు పరిశీలించారు. నిక్షాయ్ యాప్ జిల్లా ఉపయోగిం చుకోవాలని సిబ్బందికి అవగాహన కల్పించారు. బిసిజీ వ్యాక్సినేషన్‌ను , పలు రికార్డులకు సంబంధించి రికార్డులను మెయింటినెన్స్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరిమకులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గౌరీ, ల్యాబ్ టెక్నీషియన్ షణ్ముగం, ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై సమీక్షిస్తున్న ఆర్‌డివో భవానీ

ఓటరు జాబితాపై సమీక్ష

ప్రజాశక్తి -విజయపురం (నగరి): ఓటరు జాబితాలో పొరపాట్ల సవరణపై ఆర్డీవో భవానీ శంకరి అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఓటర్ల జాబితాపై అన్ని పార్టీల వారితో చర్చించారు. ఏవైనా పొరపాట్లు ఉంటే సూచించాలన్నారు. దీనిపై పలువురు మాట్లాడుతూ ఓట్లు కొన్ని ప్రాంతాల్లో జిగ్‌జాగ్ అయిందన్నారు. ఒకే ఇంటిలోని ఓట్లు కొన్ని ఒక వార్డులో ఉంటే మరికొన్ని మరో వార్డులో ఉందన్నారు. అలాంటి పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. దీనిపై ఆర్డీవో మాట్లాడుతూ ఆ తరహా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఇలా నెలకోసారి అఖిలపక్ష సమావేశం నిర్వహించవచ్చని ఆ సమయాల్లో అఖిలపక్ష నేతలు వారి అమూల్యమైన సలహాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు.


ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరుతున్న ప్రజలు

గుట్టను తవ్వేస్తున్నారు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: 'గ్రామస్తుల మేత భూమి గుట్టను తవ్వస్తున్నారు.. రక్షించండ..' అంటూ జీడీనెల్లూరు మండలం నెల్లేపల్లి గ్రామస్తులు సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మెన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ సర్వే నెంబర్ 768లో ఉన్న మేత పరంబోకి గుట్టను హిరిప్రసాద్‌రెడ్డి, శివారెడ్డి, పెద్దబ్బరెడ్డిలు జేసీబితో చదను చేసి ఆక్రమించు కుంటున్నారని ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరారు. ప్రభుత్వ స్థలాన్ని శ్మశానం కోసం కేటాయించాలని, దారి సౌకర్యం కల్పించాలని కోరారు.

శిక్షణా కేంద్రానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి - గంగాధర నెల్లూరు: పంచాయతీ రాజ్ ట్రైనింగ్ సెంటర్ కై బొమ్మవారిపల్లె బస్టాప్ కు సమీపంలోని స్థలాన్ని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ భార్గవి, పంచాయతీరాజ్ డిఇ ఆనందరెడ్డి, తహశీల్దార్ చంద్రశేఖర్‌లు సోమవారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ గంగాధర నెల్లూరు పంచాయతీ బొమ్మవారిపల్లి బస్ స్టాప్ సమీపంలో పంచాయతీరాజ్ శాఖ తరపున కార్యదర్శుల ట్రైనింగ్ సెంటర్ భవనం నిర్మాణం కోసం ఈ భూములను పరిశీలించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ సుగుణాకర రావు, సచివాలయం సర్వేయర్ వాసు పాల్గొన్నారు.

స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

రైల్వే అండర్‌బ్రిడ్జికి స్థల పరిశీలన

ప్రజాశక్తి -విజయపురం (నగరి): మున్సిపల్ పరిధిలోని ఏకాంబరకుప్పం ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న అండర్ బ్రిడ్జి చాలా చిన్నదిగా వుండడంతో వాహనాలు ప్రయాణించే విధంగా మార్చాలంటే స్థలం కూడా ఆ ప్రాంతంలో లేదని మరో ప్రాంతంలో అండర్‌బ్రిడ్జి నిర్మించి ఇవ్వాలని బీజేపీ నేతలు రైల్వే అధికారులను కోరారు. ఏకాంబరకుప్పం ఇండియన్ బ్యాంకు ఉన్న దారిలో అండర్‌బ్రిడ్జి నిర్మిస్తే అను కూలంగా ఉంటుందని తెలిపారు. అయితే ఇందుకు మున్సిపల్ అధికారుల అనుమతి కావాలని రైల్వే అధికారులు కోరడంతో సోమవారం మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన బీజేపీ నేతలు ఈ విషయం తెలుపగా సంబంధిత ప్రాంతాన్ని కమిషనర్ ప్రత్యక్షంగా వెళ్లి పరిశీలించారు.


స్థలాన్ని పరిశీలిస్తున్న మున్సిపల అధికారులు

ప్రజా ఫిర్యాదులు అలసత్వం చేయకండి: ఎఎస్‌పి

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ప్రజా ఫిర్యాదులు అలసత్వం చేయవద్దని ఎఎస్పీ రాజశేఖర్‌రాజు అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారవేదిక నిర్వహించారు. అడిషన్ ఎస్పీ రాజశేఖర్ రాజు, డిఎస్పీ రాంబాబు ప్రజల నుండి 57 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం లేకుండా, వాటిని సమర్థవంతంగా తీర్చాలంటూ, అడిషనల్ ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులన్నింటిపై చట్టపరమైన విచారణ జరిపి, నిర్దేశించిన గడువు లోగా సమస్యలు పరిష్కరించా లని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 57 ఫిర్యాదులు అందాయి, చీటింగ్ 3, సైబర్ క్రైమ్ 2, కుటుంబ తగాదాలు 11, వేదింపుల 6, ఇంటి తగాదాలు 2, భర్త వేధింపులు 2, భూ తగాదాలు 18, డబ్బు తగాదాలు 7, దారి తగాదాలు 5, ఆస్తి తగాదాలు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందాయి.

'నిధి'కి ఆదరణ పెరుగుతోందా?

- ఎమ్మెల్యే తమ్ముడు వివాద రహితుడు, సౌమ్యుడు అని పేరు..
- త్వరలోనే ప్రత్యక్ష రాజకీయ ప్రవేశం

ప్రజాశక్తి -వెదురుకుప్పం: మండలం లోని కొమ్మరగుంటలో రెండు రోజుల క్రితం జల్లికట్టు నిర్వహించారు. ఈ ఉత్సవాలలో వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకుల ఫొటోలతో కూడిన పట్టీళ్లు ఎద్దుల కొమ్ములకు కట్టి వదులుతారు. ఇది బహుమతిగా భావిస్తారు. ఈ నేపథ్యం లో నియోజక వర్గంలో కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు, పక్కన వి నిధి ఫొటోలు పట్టీలు (కొయ్య చెక్కతో తయారు చేసిన) ప్రత్యక్షమయ్యాయి. వీటిని చూసిన జనం స్థానికులు, ఎమ్మెల్యే తమ్ముడు నిధి చాలా మంచి వ్యక్తి, వివాద రహితుడు, సౌమ్యుడు అనే ముద్ర ప్రస్తుతం నడుస్తోందని బహిరంగంగా చర్చించారు. త్వరలోనే ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రచారం ఊపదుకుంది. కొమ్ములకు కట్టే పలకల పై ఫొటో పెట్టి ఊరేగింపు చేశారు. దీన్ని పరిశీలిస్తే నియోజకవర్గంలో అతనికి ఆదర ణ పెరుగుతోందని టిడిపిలో బహిరంగ చర్చ నడుస్తోంది.

జల్లికట్టు పలకలపై ప్రత్యక్షమైన ఎమ్మెల్యే తమ్ముడు నిధి ఫొటో

నారాయణస్వామిని కలిసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి- ఎస్ఆర్ పురం : మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి విదేశ పర్యటన అనంతరం స్వదేశానికి చేరుకున్న సందర్భంగా ఎస్ఆర్ పురం మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు పుత్తూరులోని ఆయన స్వగృహంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. నాయకులు, కార్యకర్తలు ఆయనకు సమస్యలు వివరించారు. మాజీ డిప్యూటీ సీఎం మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు అధైర్య పడవద్దని నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇంటింటికి వెళ్లి నాయకులను, కార్యకర్త లను అందరూ కలిసికట్టుగా కలిసి వారికి ధైర్యం నింపాల న్నారు. వచ్చే ఎన్నికలలో జగనన్నను ముఖ్యమంత్రిని చేయా లన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోవిందయ్య, మాజీ సర్పంచ్ కటిక పల్లి మణి, యుగంధర్, కొత్తపల్లి సాము, ధరణి, ఆబురు , శేషాద్రి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ డిప్యూటీ సిఎం నారాయణస్వామిని కలిసిన వైసిపి నాయకులు

పాడి పశువులకు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - రామకుప్పం: మండలంలోని బందార్లపల్లి పంచాయతీ నక్కబాలేపల్లి గ్రామంలో పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి మాట్లాడుతూ ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో ఉచిత లింగ నిర్ధారణ, లింగ వీర్యం, కృతిమ గర్భధారణ ప్రారంభించారు. పెయ్యదుడా పుట్టించుకునే లింగ నిర్ధారణ వీర్యాన్ని 1300 విలువ చేస్తుందన్నారు. పాడి రైతులు ఉచితంగా అందిస్తారన్నారు. రైతులకు ఇంటి వద్దకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు మోయుద్దిన్, రవిశంకర్, చంద్రశేఖర్ టిడిపి నేతలు రమేష్ రెడ్డి, మురళీమోహన్, కృష్ణమూర్తి, రాజగోపాల్ పాల్గొన్నారు.

రామకుప్పంలో

శాంతిపురం : స్థానిక ప్రభుత్వ పశువైద్యశాల కేంద్రంలో పశు సంవర్ధక శాఖ-పశు గణాభివృద్ధి సంస్థ,ఎన్ డిడిబి రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా పశువులకు ఉచిత లింగ నిర్ధారిత వీర్యం, కృత్రిమ గర్భధారణ సేవను మండల పశు వైద్య అధికారి సయ్యద్ చాహతుల్లా ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ 1300 రూపాయల విలువ చేసే వీర్యాన్ని పేయ దూడ పుట్టించగలిగే వీర్యాన్ని ఉచితంగా అందిస్తారని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు భాష్యం విశ్వనాథ నాయుడు, గుంజార్లపల్లి సర్పంచ్ ఇ. విజయరామిరెడ్డి, చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ ఉదయ్ కుమార్,ఈడుగ రమేష్, నాగరాజు, చలప తి, పాడి రైతులు పాల్గొన్నారు.

హమీదాఖాన్‌కు పరామర్శ

ప్రజాశక్తి- కార్వేటినగరం: మేజర్ పంచాయతీ కార్వేటినగరంలోని బాషా బీడీ యజమాని హమీద్ ఖాన్ కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు సమాచారం అందుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి సోమవారం హమీద్ ఖాన్ నివాసంలో కలసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాను రాజకీయ ఆరంగేట్రం చేయడానికి హమీద్ ఖాన్ తండ్రి సుభాన్ ఖాన్ అన్ని విధాల అండగా నిలిచారని, సమితి అధ్యక్షుడిగా గెలుపొందడానికి సుభాన్ ఖాన్ కుటుంబం అన్నివిధాల సహాయ సహకారం అందించిందన్నారు. తనకు అన్ని విధాల చేదోడుగా ఉంటున్న సుభాన్ ఖాన్ కుమారుడు హమీద్ ఖాన్ తనకు సోదరుడితో సమానమని చెప్పారు. ఆ కుటుంబానికి తాను ఎప్పుడూ రుణపడి ఉంటానని పేర్కొన్నా రు. మంచికి మారు పేరుగా సుభాన్ ఖాన్ కుటుంబం నిలుస్తోందని పేర్కొన్నారు. మాజీ డిప్యూటీ సీఎం వెంట మండల కన్వీనర్ శేఖర్ రాజు, సర్పంచ్ ధనంజ యవర్మ, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి చందురాజు, ఉప సర్పంచ్ శేషాద్రి. తౌఫీరాఖాన్, రఫీ, గిరిజ, మోహనమ్మ, సుమతి. మోహనకుమారి, అంబిక, అరుణ, రవిరెడ్డి, శివప్రకాష్, శ్రీనివాసులురెడ్డి, దామురెడ్డి, వెంకటరత్నం, పలువురు పాల్గొన్నారు.


హమీద్ ఖాన్‌ను సన్మానిస్తున్న నారాయణస్వామి

బిసిఎన్ విద్యార్థుల విజయదుందుభి

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : బిసిఎన్ విద్యాసంస్థల విద్యార్థులు తమ పరీక్షలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి విజయ దుందుభి మోగించారని విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు బీసీ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన అటానమస్ హోదాలో తమ విద్యాసంస్థ ఎంటెక్, ఎంబీఏ విద్యార్థులకు మొదటి సంవత్సరానికి సంబంధిం చిన మొదటి సెమిస్టర్ పరీక్షలను గత ఫిబ్రవరి నెలలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరీక్ష ఫలితాలను జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఎగ్జామినేషన్స్ పరిశీలకులు ప్రొఫెసర్ డాక్టర్ చిత్ర, ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర బాబు, వైస్ ప్రిన్సిపాల్, డాక్టర్ భాస్కరన్, కళాశాల కంట్రోలర్ అఫ్ ఎక్సమినేషన్స్ సోమసుందరం లతో కలిసి సోమవారం విడుదల చేశారు. ఈ ఫలితాల ప్రకారం తమ విద్యార్థులు అయిన అనంగీ జోష్నా 87.97 శాతం మార్కులతో ప్రథమ స్థానం లోను, వి ఎల్ ఎస్ ఐ విభాగానికి చెందిన హర్షిత రాజ్ 86.76 శాతం మార్కులతో ద్వితీయ స్థానం లోను, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఏకాంబరం 86.49 శాతం మార్కులు సాధించి తృతీయ స్థానం లో ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అత్యధిక శాతం విద్యార్థులు డిస్టెంక్షన్, ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి, తమ కళాశాల కీర్తి ప్రతిష్టలను పెంచినట్లు తెలిపారు. ఎంబీఏ ఫలితాల ప్రకారం నాగలక్ష్మి 87.75 శాతం మార్కులతో ప్రథమ స్థానంలోను, స్. సౌమ్యశ్రీ 86.25 శాతం మార్కులతో ద్వితీయ స్థానం లోను, ఎం.ఉదయశ్రీ 84 .38 శాతం మార్కులతో తృతీయ స్థానం లోను ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

ఫలితాలు చూపుతున్న బిసిఎన్ విద్యా సంస్థల సిబ్బంది

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి -సోమల: మండలంలోని 300 కుటుంబాల ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ మాసాన్ని పురస్కరించుకొని తిరుపతి లోని శ్రీనివాస మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి యాజమాన్యం ఇఫ్తార్ విందు ఇచ్చారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి యజమాని సూర్య సేన్ మాట్లాడుతూ అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు రతి ఏడాది ఇఫ్తార్ విందు అందిస్తామని అందులో భాగంగా సోమవారం మండలంలోని దాదాపు 300 కుటుంబాల ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కోఆర్డినేటర్ షేక్ ఖాదర్, మత గురువు ఉమర్ ఫారూఖ్ పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనరసింహస్వామి వసంతోత్సవం

ప్రజాశక్తి -రొంపిచర్ల: పులిచెర్ల మండలం దేవళంపేటలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి వసంతోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్వామికి అభిషేకాలు నిర్వహించి, హంస వాహనంపై గ్రామంలో ఊరేగించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో లక్ష్మీనరసింహస్వామి వారికి చక్రస్నానం నిర్వహించారు. ఈ వేడుకలకు భక్తులు హాజరయ్యారు.

పట్టు వస్త్రాలు సమర్పణ

పులిచెర్ల మండలం దేవళంపేట లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి పుంగనూరు టిడిపి ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. చల్లా బాబుతోపాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పేదలు, కార్మికులకు ఇంటి స్థలాలు కేటాయించాలి

ప్రజాశక్తి -విజయపురం (నగరి): విజయపురం మండలం పాతార్కాడులో 85 మంది పేదలకు ఇంటిపట్టాలు ఇచ్చారని ఇళ్లస్థలాలు చూపలేదని వారికి వెంటనే ఇంటిస్థలాలు చూపాలని వారితో పాటు నియోజక వర్గంలోని పేద కార్మిక వర్గాల వారికి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఇంటిస్థలాలు చూపాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు డిమాండ్ చేశారు. సోమవారం పేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని కోరుతూ సీపీఐ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య అధ్యక్షతన టవర్ క్లాక్ సెంటర్ నుంచి ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి ధర్నా చేశారు. ఆర్డీవో భవానిశంకరికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పట్టణ నాయకులు మురళి, శేఖర్, సిరావుద్దీన్ పాల్గొన్నారు.

ఎండ వేడిమికి జాగ్రత్తలు తీసుకోవాలి

పిఎచ్‌సి డాక్టర్ పూజిత

ప్రజాశక్తి - రామకుప్పం: భానుడి ఎండ తీవ్రతలకు ప్రజలు అప్రమత్తంగా ఉండి వడదెబ్బ తగల కుండా చూసు కోవాలని విజలాపురం పిహెచ్ సి డాక్టర్ పూజిత ప్రజలకు అవగాహన నిర్వహించారు. సోమవారం గాంధీ నగర్, విజలాపురంలో ప్రజలకు ఎండ తీవ్రతపై పలు సూచనలు, సలహాలు అందించారు. ఎక్కువగా ఎండలో తిరిగితే దేహంలోని లవణాలు చెమట రూపంలో వెళ్లి ఉష్ణోగ్రత శరీరంలో ఎక్కువ అవుతుందన్నారు. దీంతో మజ్జిగ, టెంకాయలు, ఓఆర్ఎస్ లు , చల్లటి పానీయాలు తీసుకోవాలన్నారు. ఎండ తీవ్రతకు తట్టుకోలేని వారు వైద్య చికిత్సలు అందించుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ బాలు, కృష్ణవేణి, ప్రమీల, చంద్రమణి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కల్పవృక్ష వాహనంపై శ్రీ కోదండరాముడు

ప్రజాశక్తి -శాంతిపురం: రాళ్ళబూదుగూరు లోని శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల భాగంగా 11 వ రోజు సోమవారం స్వామి వారు కృష్ణా అవతారం లో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామికి సప్తవర్ణ మంగళ హారతులు, ప్రాకారాలు, నైవేద్యాలు సమర్పించారు. తరువాత కల్పవృక్ష వాహనంపై రాళ్ళబూదుగూరు వీధుల్లో విహరించారు. ఈ సేవకు ఉభయ దారులుగా వెంకటేశ్వర యూత్, రాళ్లబూదుగూరు ఎగువ వీధికి చెందిన , రామేగౌని పల్లి గ్రామస్తులచే నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. బ్రహ్మోత్సవాల భాగంగా నిత్య అన్నదానం, కోలాటాలు డీజే కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Before The VIII Addl. Motor Accident Claims Tribunal : Nellore
M.V.O.P.No. 31 / 2024

Parvathala Kanthamma - Claimant
Versus
1. V. Radhakrishnan
and 5 others - Respondents

Notice

To,
R1.V.Radhakrishnan, S/o **S.Varadhan,** Santhapeta, Chittoor, Chittoor District, Driver of the Lorry bearing No. AP-03-TB-3334.

పై నెంబరున క్లయిమెంట్ మీపై నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే21-04-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎ.వి.ఎస్.రవీంద్ర కుమార్, బి.ఎ., బి.ఎల్.,
క్లయిమెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

IN THE COURT OF THE ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION), CHITTOOR.
I.A.NO. 55 OF 2021
O.S.NO. 20 OF 2021

Between:
G.Penchalaiah ...Petitioner/Plaintiff
And:
Annoor Shamsheer...Respondent/Defendant

NOTICE TO THE REPONDENT

To,
Annoor Shamsheer,
S/o. Late Annoor Masthan, residing at D.No.30-280, Revenue ward No. 30, Vijayalakshmi Colony, Santhapet, Chittoor Town and District, Andhra Pradesh.
Sir, Please take notice that the petitioner/ plaintiff has filed the above I.A. for attachment of petition schedule mentioned immovable property before Judgment belongs to you towards security for the suit amount with costs and the above said IA is posted to **28-03-2025** for your appearance. Please be present on the said date before the said court on **28-03-2025 at 10.30 A.M.** either in person or through an Advocate and file your objections if any, failing which the matter will be decided in your absence as ex-parte.
Hearing Date:28-03-2025.

Sd/-**P.PRAKASH REDDY**
Advocate for the Petitioner.

IN THE COURT OF THE ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION), CHITTOOR.
I.A.NO. 147 OF 2023
O.S.NO. 20 OF 2021

Between:
G.Penchalaiah ...Petitioner/Plaintiff
And:
Annoor Shamsheer ...Respondents

NOTICE TO THE 1ST REPONDENT

To,
Annoor Shamsheer,
S/o. Late Annoor Masthan, residing at D.No.30-280, Revenue ward No. 30, Vijayalakshmi Colony, Santhapet, Chittoor Town and District, Andhra Pradesh.
Sir,Please take notice that the petitioner/ plaintiff has filed the above I.A. to implead Asharani Kakarala w/o Kakarla Ramesh as 2nd defendant in the above suit. The above said IA is posted to **28-03-2025** for your appearance. Please be present on the said date before the said court on **28-03-2025 at 10.30 A.M**. either in person or through an Advocate and file your objections if any, failing which the matter will be decided in your absence as ex-parte.
Hearing Date:28-03-2025.

Sd/-**P.PRAKASH REDDY**
Advocate for the Petitioner.

IN THE COURT OF THE ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION), CHITTOOR.
O.S.NO. 20 OF 2021

Between:
G.Penchalaiah ....Plaintiff
And:
Annoor Shamsheer ....Defendant

NOTICE TO THE DEFENDANT

To,
Annoor Shamsheer,
S/o. Late Annoor Masthan, residing at D.No.30-280, Revenue ward No. 30, Vijayalakshmi Colony, Santhapet, Chittoor Town and District, Andhra Pradesh.
Sir, Please take notice that the plaintiff has filed above suit against you for recovery of sum of Rs.22,25,865-00 together with further interest from the date of suit to till the date of realization and for costs. The said suit is posted to **28-03-2025** for your appearance. Please be present on the said date before the said court on **28-03-2025 at 10.30 A.M.** either in person or through an Advocate and file your objections if any, failing which the matter will be decided in your absence as ex-parte

Sd/-**P.PRAKASH REDDY**
Advocate for the Plaintiff.